చిత్రభూమి

మహత్తర దృశ్యకావ్యంగా 'రామపట్టాభిషేకం' నిర్మాణం

— రామారావు ఆకాంక్ష

"సీతారామకళ్యాణం" తర్వాత రామాయణగాథను తీసుకుని "రామపట్టాభిషేకం" అనే పేరుతో మహత్తరమైన దృశ్యకావ్యంగా ఒక చలనచిత్రాన్ని నిర్మించదలచినట్టు ఎన్. టి. రామారావు గత ఆదివారం రాత్రి పత్రికా విలేకరులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో వెల్లడించారు.

మోజంజాహీ మార్కెట్ ప్రాంతంలోని ఎన్.టి.ఆర్ ఎస్టేట్‌లో మూడు గంటలకుపైగా సాగిన ఈ ఇష్టాగోష్ఠిలో రామారావు తమ భవిష్యత్ కార్యక్రమాలగురించి వివరించడమేగాక కొన్ని స్పష్టీకరణలు కూడా చేశారు. చాలా బహిర్బాహ్యవాతావరణంలో సాగిన ఈ గోష్ఠి కొన్నిఅపోహల తొలగింపునకు కూడా వీలు కల్పించినది.

వచ్చే జూన్ నాటికల్లా ప్రపోజ్డ్ చిత్రపురిలో తాను స్టూడియో నిర్మాణాన్ని చేపడతానని రామారావు చెప్పారు. "వరకట్నం" స్క్రిప్టును ప్రతిభారచయితలకు చూపిస్తూ రామారావు చిత్రనిర్మాణం ప్రారంభించడానికి ముందే తాను అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకుంటానని స్క్రిప్టును కూడా రహస్యంగా ఉంచుకోక సమర్థులైన నలుగురికి చూపించి వారి అభిప్రాయాలు, సలహాలువిని తుది రూపమిస్తామని చెప్పారు. ఇలా చేయడానికి కొంత ఆలస్యం జరుగుతుంది కాని చివరకు రూపొందే వస్తువు ఉత్తమశ్రేణిదై ఉండటానికి అవకాశముంటుందని అన్నారు.

"శ్రీరామపట్టాభిషేకం" చిత్రాన్ని తాను నిర్మించిన, నిర్మించబోయే చిత్రాలన్నిటిలోకి అత్యంత భారీ యెత్తున నిర్మించాలన్నది తమ గాఢమైన ఆకాంక్షఅనిరామారావు చెప్పారు. పైగా ఈ చిత్రంలో రామరావణ పాత్రలు రెండింటినీ తామే నిర్వహించదలచినట్లు ఆయన వెల్లడించారు. 'శ్రీకృష్ణ పాండవీయం'లో కృష్ణదుర్యోధన పాత్రలు రెంటినీ తామే నిర్వహించినప్పటికీ అవి ప్రత్యక్షంగా సంఘర్షణపడే పాత్రలు కావు. రామరావణ పాత్రలకు ప్రత్యక్ష సంఘర్షణ ఉంటుంది. అందుచేత కొన్నిపోరికలున్నప్పటికీ కృష్ణదుర్యోధన పాత్రలను నిర్వహించడంకంటే ఈ పాత్రల నిర్వహణభిన్నమైనది. అందుకే ఈపాత్రలను నిర్వహించి మెప్పించాలన్నది తమ పరమ లక్ష్యమని అన్నారు.

హిందీరంగంపట్ల అయిష్టత

హిందీరంగంలో ప్రవేశించగూడదన్న మీ నిర్ణయంలో మార్పు లేదా అని ప్రశ్నించగా ఆయన తెలుగు ప్రజల అభిమానం విశేషంగా ఉండి తీరిక లేకుండా ఉన్నదని అన్నారు. "నయా ఆద్మీ" సమయంలోనే హిందీరంగంలో ప్రవేశించే అవకాశం తమకులభించినదని అయితే తమకుకష్టంగా లేదని అన్నారు.

కృష్ణపాత్రకు ఒక ప్రత్యేక రూపకల్పన చేశారుకదా హిందీ రంగంలో కూడా అటువంటి పాత్ర నిర్వహించడానికి ఇష్టపడతారా అని ప్రశ్నించగా రామారావు కృష్ణ, రామ పాత్రలు నిర్వహించే సమయంలో తాముపాటించే నియమాలు కొన్ని ఉన్నాయని వెల్లడించారు. "నాకు కొన్ని విశాతనమైన భావాలు ఉన్నాయి" భగవంతునిలో విశ్వాసం ఉన్నది. కృష్ణుని పాత్రను రామునిపాత్రమాదాన నిర్వహించేటప్పుడు కొన్ని నియమాలు పాటిస్తాను ఆహారం విషయంలో ఆహార్యం విషయంలో కూడా. రాముని పాత్రను ధరించేటప్పుడు నరికతనంగా నియమం పాటిస్తాను. మద్రాసులోని నిర్మాతలు దీనికి అలవాటు పడిపోయారు. బొంబాయిలో ఈ నియమాలను పాటించడం సాధ్యంకాక పోవచ్చు అందుకే కృష్ణుని పాత్రను ధరించడానికి ఒకపాత్ర అవకాశం వచ్చినప్పటికీ ఒప్పుకోలేదు" అని ఆయన అన్నారు.

సీతారామరాజుపై చిత్రనిర్మాణం

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గురించి సీతారామరాజు చిత్రం నిర్మించాలనే కోరిక తమకు ఇప్పటికీ ఉన్నదనీ కథ కూడా సిద్ధంగా ఉన్నదని చెప్పారు. అయితే ఆ విప్లవవీరుని గురించి ఎన్నో రకాలకథలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో చాలాభాగం యదార్థానికి దూరంగా ఉన్నాయి. తాను నిర్మించే చిత్రం పరిశోధన జరిపి సేకరించిన యదార్థసమాచారం ఆధారంగా ఉండాలన్నది తమకోరిక. ఈ మధ్య కొన్ని చిత్రాలలో సీతారామరాజు గురించి కొన్ని చిన్న నృత్యనాటికల వంటివి వచ్చాయి. వీటన్నిటినిబట్టి ప్రజలకు ఆవిప్లవ వీరుడంటే రకరకాల అభిప్రాయాలు ఏర్పడుతున్నాయి మరి తాను నిర్మించే చిత్రం వాటికిభిన్నంగా ఉన్నప్పుడు ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారు అన్నది భయంగాఉన్నదని చాపరికం లేకుండా చెప్పారు.

ఈ విషయంపై కొంత పండితచర్చ లేవదీయడం ద్వారా ప్రజాభిప్రాయం వాస్తవ పరిస్థితులకు అనుకూలంగా మలచడానికి కృషి జరగాలన్న సూచనతో ఆయన వీక్షభించారు.

సీతారామరాజు మరణించారనే మీ అభిప్రాయమా అని ఒకవిలేకరి ప్రశ్నించగా ఔనని రామారావు సమాధానం చెప్పారు. సీతారామరాజు, సుభాష్ వంటి స్వాతంత్ర్యవీరులగురించికి ఉన్నట్టయితే రహస్యంగా ఉండరు, ఉండవలసిన పనిలేదని అన్నారు

విభేదాలకు ఆస్కారంలేదు

చలనచిత్ర పరిశ్రమలో అగ్రకథానాయకులైన నాగేశ్వరరావుకు,తమకు మధ్య విభేదాలు ఉండవలసిన అవసరం లేదని రామారావు అన్నారు. నాగేశ్వరరావును "మ్రదర్" అని పేర్కొంటూ మా ఇద్దరిమధ్య అభిప్రాయ భేదాలున్నట్టు దేశంలో ఒక భావన ఉన్నదని. కొందరి అభిమానులు పరస్పరం కలహించుకోవడం కూడా కొన్ని చోట జరిగినదని అది వాంఛనీయంకాదని అన్నారు. "160 చిత్రాలకు పైగా పనిచేశాను, జీవితంలో ఒక సాయి సాధించాను. 45 సంవత్సరాల వయస్సు వచ్చినది. ఈ దశలో ఒకరిపై ఈర్ష్య ఉండటానికి ఆస్కారంలేదు" అని అన్నారు.

తర్వాత రామారావు పత్రికా ప్రతినిధులకు 70 ఎమ్. ఎమ్. థియేటర్‌ను చూపించారు. థియేటర్‌కు తుది మెరుగులుదిద్దుతున్నారు.ఏప్రిల్ లో థియేటర్ ప్రారంభం కాగలదని అన్నారు.

ప్రక్క నేనిర్మిస్తున్న 35 ఎమ్. ఎమ్. థియేటర్ నిర్మాణం పనికూడా జరుగుతున్నది.

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ "బంగారు గాజులు"

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్‌వారి చిత్రానికి శ్రీ సారథి స్టూడియోలో ఈ నెల రెండవ వారంలో తెరపి లేకుండా షూటింగ్ జరిపారు.

గత ఆదివారంనాడు పత్రికల ప్రతినిధులు పెట్టుపైకి వెళ్ళినవారికి తలపై గాయాలతో నాగేశ్వరరావు మంచం పట్ట ఉన్నారు పత్రికా ప్రతినిధులను చూడగానే నవ్వుతూ దెబ్బలుతగిలాయని అన్నారు పలామర్శించడానికే వెళ్ళవిచ్చామని వారుకూడా చమత్కారిగా దర్శకుడు సి. ఎస్. రావు చెక్ కు సిద్ధమైనారు.

తర్వాత విలేకరులతో ముచ్చటిస్తున్న నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి ఈ చిత్రానికి "బంగారు గాజులు" అని శాస్త్రీయంగా నామకరణం జరిగినప్పటికీ ఇంకా మంచిపేరు ఏదైనా దొరుకుతుందేమోనని చూస్తున్నట్టు చెప్పారు.

వచ్చేనెలలో చిత్రం షూటింగ్ పూర్తి చేయాలని సంకల్పించినట్టుకూడాఆయన చెప్పారు.

'ఆయేగా ఆనేవాలా'' కుమ్‌కుమ్

'నిలువుదోపిడీ' చిత్రం గురించి రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తావన

పంచాయతివ్యవస్థకుసమితి పెనిడెంటుపదవికిఅగౌరవం వచ్చేవిధంగా "నిలువుదోపిడి"పనిచిత్రీకరించారని శాసనసభ్యులు శ్రీమతి కమ్మారిదేవి శాసనసభలో శనివారం నాడు ఆరోపించారు.

ప్రశ్నోత్తరాలసమయంలో అనుబంధ ప్రశ్న విస్తూ ఆ చిత్రాన్ని పెట్టారుబోర్డు ఎలాసర్టిఫై చేసిందని ఆమె ప్రశ్నించారు.

కమ్యూనిస్టు సభ్యుడు పూళ్ళ సుబ్బయ్య వెంటనే లేచిన చిత్రంలో పంచాయతిసమితి పెనిడెంటుఅధికారాల గురించి చిత్రీకరించినదంతయు వాస్తవమే కదండి అన్నారు.

పంచాయతిరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి సమాధానమిస్తూ తాను కూడా ఆ సినిమా చూసానని ఆది కేవలం వ్యంగ్యంగా చిత్రీకరించినదేగాని ఎవరిని ఉద్దేశించనది కాదని చెప్పారు.

* "తల్లి * ప్రేమ" *

మార్చినెలలో విడుదల

కుటుంబగాథను ఉదాత్తమయిన సామాజిక ధర్మాలను జతపరుస్తూ నిర్మించిన చిత్రం "తల్లిప్రేమ" మార్చినెల రెండవ వారంలో పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదల కాబోతోంది.

నిర్మాత: యం. ఆజమ్; దర్శకత్వం: శ్రీ కాంత్; స్వరకల్పన: సుదర్శనం; రచన భమిడిపాటి రాధాకృష్ణ.

ఈ చిత్రంలో యన్. టి. రామారావు సావిత్రి, రామ్‌మోహన్ – కాంచన, నాగభూషణము – ఛాయాదేవి; పద్మనాభం – గీతాంజలి; రేలంగి, రమణాచలం నటించారు.

"పాలమనసులు"లో జమున హరనాథ్

సుడిగుండాలులో స్వాతంత్ర్య సమరంపై నృత్యనాటిక

చక్రవర్తి చిత్ర వారి "సుడిగుండాల"లో స్వాతంత్ర్య సమరాన్ని గురించిన గేయనాటిక ఒకప్రధానాకర్షణ.పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'ఆధారంగా బొంబాయినృత్య దర్శకుడు పార్వతికుమార్ రూపొందించిన గేయ నాటికకు ఇది ఇంచుమించు తెలుగు అనువాదం.ఈ గేయాన్ని దాశరథి వ్రాశారు. సంగీత దర్శకుడు కె.వి. మహాదేవన్.

ఈ గేయనాటికలో స్వాతంత్ర్య సమరం దేశవిభజన, గాంధీజీ హత్యోదంతం ఉన్నాయి. నిన్నినటులు అక్కినేని నాగేశ్వరరావు, కాంచనాదేవుల కుమారులు ఇతర బాలనటులు దీనిలో పాల్గొన్నారు.

సమకాలీన పాంఘిక జీవితంపై మూలెన వ్యంగ్యచిత్రం "సుడిగుండాలు" రీరికార్డింగ్ పూర్తిఅయి ఏప్రిల్ నెలలో విడుదలకు తయారవుతున్నది.

ఈ చిత్రంలో నాగేశ్వరరావు గుమ్మడి తెలుగునటులు బృందం, పలువురు స్థానిక బొంబాయి కళాకారులు నటించారు.

పూర్తిగా ఔట్‌డోర్‌లో నిర్మిస్తున్నకొత్తతరహా చిత్రం "విష వలయం"

అన్నపూర్ణా ఎంటర్ ప్రైజెస్ అనే కొత్త సంస్థ "విషవలయం" అనే కొత్తతరహా అపరాధపరిశోధక చిత్రం పూర్తిగా ఔట్ డోర్ లోనిర్మిస్తున్నారు ఈచిత్రానికి నిర్మాత దర్శకుడు. కథ సంభాషణల రచయిత యస్. వి. రామారావు కోసే అసోసియేట్ దర్శకుడు.

ఈ చిత్రంలో ఒక్క రమణమూర్తి తప్పతక్కిన నటీనటులంతా కొత్తవారే కావడం మరో విశేషం. విరిలో శశిరాజే (ద. ఇ.నాగేశ్వరరావు వసంతరావు. సోమేశ్వరరావు ముఖ్యపాత్రలను నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రానికి జనవరి 15వ తేదీనుండి నల్లమలై అడవులలో 15 రోజులపాటు షూటింగ్ సాగించారు. కాలుగు రీళ్లు పూర్తిఅయినవి. మళ్ళీ ఈ నెల 19వ తేదీనుండి నల్లమలై ప్రాంతంలో షూటింగ్ సాగిస్తున్నారు ఈ షూటింగ్ మార్చి రెండవ వారికు పరకు సాగుతుంది. దీనితో చిత్రం మూడు వంతులు పూర్తవుతుంది.

ఆతర్వాత మార్చి నెలలో ఆదిలాబాద్ అడవులలో కుంటూల జలపాతం సమీప ప్రాంతాలలో కొన్ని దృశ్యాలు చిత్రీకరించి షూటింగ్ పని పూర్తి చేసారు.

కొత్త నటీనటులను ప్రవేశపెట్టడం, కొత్తతరహా కథను ఎన్నుకోవడమేగాక నిర్మాత యస్. వి. రామారావు సాంకేతిక నిపుణులను కూడా కొత్త వారిని పెట్టుకున్నారు. అంటే వారంతా చలనచిత్ర పరిశ్రమలో వివిధ శాఖలలో సహాయకులుగా చాలకాలంపాటు పని చేసినవారే. అయితే స్వతంత్రంగా ఆయా శాఖలను నిర్వహించడం ఇదే తొలిసారి. ఇలాటివారిలో ఛాయాగ్రహణ దర్శకుడు ఎస్. రామకృష్ణరావు, కళాదర్శకుడు ఎ. ఆర్. కృష్ణమేకప్ రంగరాజు తదితరులు ఉన్నారు.

బి. ఆర్. కొడాలి సంగీత దర్శకులు లోగడ కొన్ని చిత్రాలకు నృత్య దర్శకత్వం వహించిన వేదాంతం జగన్నాథశర్మ నృత్య దర్శకుడు.

శ్రీసారథిస్టూడియోలో ఈచిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తారట

ఈ చిత్రాన్ని ఏప్రిల్ నెలలో విడుదల చేయాలని నిర్మాత సంకల్పం.

"తల్లిప్రేమ"లో కాంచన సావిత్రి

దక్షిణాది హిందీ నిర్మాతలకు స్వంత డిస్ట్రిబ్యూషన్ సంస్థ

దక్షిణాది హిందీ చిత్ర నిర్మాతలు స్వంత డిస్ట్రిబ్యూషన్ సంస్థమనర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు.

దేశంలోని ప్రధాననగరాలన్నిటిలో తమ చిత్రాలను ఈ సంస్థ ద్వారానే వారు విడుదల చేసారు.

దక్షిణాది నిర్మాతలు ఉత్తరదేశంలో తమ చిత్రాలను విడుదల చేయడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే ఈ చర్య లక్ష్యమని దక్షిణ భారత ఫిలిమ్ వాణిజ్య మండలి అధ్యక్షుడు సుందర్ లాల్ సహనా చెప్పారు.

ఈసంస్థ స్థాపకులలో సహనా. బి. నాగిరెడ్డి. ఎ.వి. మెయ్యప్పచెట్టియార్ ఎం యల్. శ్రీనివాసన్, ఎ భీమ్‌సింగ్ సి. వి. శ్రీధర్ మొదలగు నిర్మాతలు ఉన్నారు

విదేశ ఫిలిమ్ నిర్మాణ సంస్థలైన జి.ఎమ్. కొలంబియా పిక్చర్స్, ప్యారమౌంట్ పిక్చర్స్‌వారి డిస్ట్రిబ్యూషన్ సంస్థల పద్ధతిలో ఈ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పనిచేస్తుంది.

ఎస్. వి. రంగారావు "బాంధవ్యాలు"

తమిళచిత్రం ఆధారంగా "బాంధవ్యాలు" అనే పేరుతో ఎస్.వి. రంగారావు నిర్మిస్తున్న చిత్రానికి విజయాగార్డెన్స్‌లో తొలిపాట రికార్డింగ్ ఈ మధ్య జరిగినది. సి. నారాయణరెడ్డి ఆ పాట వ్రాశారు. పాలూరిహనుమంతరావు సంగీతదర్శకత్వంలో ఘంటసాల సుశీల పాడారు.

ఎంతో అన్యోన్యంగా ఉండే సోదరుల గాథఇది. రంగారావు ధూళిపాళ సోదరులుగా నటిస్తున్నారు సావిత్రి తమ్ముని భార్యగా నటిస్తున్నది

చంద్రమోహన్, కొత్తనటి రుక్మిణి ఇందులో మరోజంట. ఎస్. వి. రంగారావు స్వయంగా దర్శకత్వం వహించే ఈ చిత్రానికి డి. వి. నరసరాజు సంభాషణలు వ్రాశారు.

పేకేటి దర్శకత్వం

"చక్రతీర్థ"విజయవంతం కావడంతో పేకేటిశివరామ్‌కు ఇప్పుడు రెండు కన్నడ చిత్రాలకు దర్శకత్వం వహించే అవకాశం లభించనది ఈ రెండుచిత్రాల నిర్మాణం వచ్చే నెల ప్రారంభమవుతుంది.

'షాగిర్ద్' మార్చివిడుదల

మలోధ్ ముఖర్జీ ఇన్ మన్‌కలర్‌లో నిర్మించిన "షాగిర్ద్" చిత్రం నారీద్వేషి అయిన ఒక యువకునిగాథ ఆ యువకునికి ప్రేమ పాఠాలు నేర్పే ప్రయత్నంలో గురువుగారు కూడా అదే అమ్మాయి ప్రేమలో పడతారు. ఈ గురు శిష్యులు అమ్మాయిగా ఐ.ఎస్. జోహర్ జాయ్ ముఖర్జీ సాయిరాబాను నటించారు.

ఈ చిత్రం మార్చి ఒకటవ తేదీన ఆంధ్రనగరాలలో విడుదల కానున్నది.

"షాగిర్ద్"లో అందాలతార సాయిరాబాను

పార్టీ ఫిరాయింపుపై చలనచిత్రం

కామ్వార్ కు చెందిన ఇండియన్ ఫిలిమ్ సొసైటీఅనే సంస్థ పార్టీ ఫిరాయింపులు ఇతి వస్తువుగా ఒక వ్యంగ్య చలనచిత్రాన్ని నిర్మించాలని సంకల్పించినది. ఈ చిత్రం షూటింగ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 18 నాడు ప్రారంభిస్తారు. "దీనికి తూఫానీ రాతే, హమ్ సే దిన్" (తుఫానురాత్రులు నవ్వేదినాలు) అని నామకరణం చేశారు.

దీనిని ప్రధానంగా పంజాబ్ హర్యానా, యు. పి. బీహార్, రాజస్థాన్, బెంగాల్ రాష్ట్రాలలో చిత్రీకరిస్తారట ఈ రాష్ట్రాలలోనే పార్టీ ఫిరాయింపులు చాలా జరిగాయి.

నాగేశ్వరరావుకు సన్మానం

పద్మభూషణ అవార్డు పొందిన మాడిపూడి వెంకట రంగయ్య పద్మశ్రీ అవార్డుపొందిన అక్కినేని నాగేశ్వరరావులకు ప్రకాశం నగర్ అసోసియేషన్ తరఫున సన్మానం చేశారు

వీరకు అధ్యక్షతవహించిన మేయర్ బాంధా రెడ్డి అవార్డుగ్రహీతలను ఘనంగా సత్కరించారు.

అసోసియేషన్ కార్యదర్శి స్వాగతం చెప్పారు. డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రసంగించారు. మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి ఎన్ చెంచురామయ్యయు సావనీర్ ను ఆవిష్కరించారు.

స్కెచ్:

అపశృతి

తన ఉన్న శాశయాలకు తగిన సుందరి లోపం వెతికి వెతికి విసిగి వేసారి పోయాడు వేణు తాను రూపొందిన పాటలను తన కమ్మని కంఠంతో ఆలాపించి రాళ్ళ రగించు రాణి...తన వాద్యవిన్యాసంలో అచ్చెరలపే అచ్చెరు పొందించగల సుందరి...పలుకులతో అమృతము చిలుకరించే చిలుకలకొలికి కోసం రంగు రంగుల కలలుకన్నాడు-అనవరతమూ పరితపించాడు. ఆ కలలు కల్లలు కాకుండా-ఆ కలలోని స్వప్న సుందరి ఇలలో సాక్షాత్కరించింది.-వేణుకోరిక ఫలించింది-వేణును వరించింది - పెద్దల ఆమోదముద్ర లభించింది.

చిన్న వయసులోనే ఆంగ్ల సాహిత్యంతో ఎం. ఏ. ప్రథమశ్రేణిలో పట్టభద్రుడై ఆధునిక కవిత్వముపై రీసెర్చ్ చేసి పి. హెచ్. డి. పొందినవాడు వేణు.

వధువు వాణి బి. ఏ. ఆమె చదువుల సరస్వతి – గాన కోయిల – వాద్యమయూరి.

పచ్చని పెళ్ళిపందిట్లో వాణీవేణుల జంటను కనులపండుగగా చూచి చిలుకా

ఏ. సూర్యప్రకాశ్

గోర్వంకలపలె పుష్కారవి ముచ్చటగా చెప్పుకున్నారు అందరూ. మూడు ముళ్ళూ పడినవి-పేరల బాన పరిసింది.

వేణు మనసు ఆనందంతో చిందులు తొక్కుతున్నది. జీవితంలో ఎన్నడూ లేనంత ఆనందంగా పున్నాడు ఆ వాడు. తమ ప్రథమ సమాగమానికి వేణు మది తొందర పెడుతున్నది, ఇంకా రెండు గంటల వ్యవధి వుంది అందుకు.

క్షణమొక యుగముగాగడుస్తున్నది. కాలం స్తంభించిపోయిందేమని క్షణాలను లెక్కిస్తూ మాటిమాటికి కొత్త వాచీవంక చూసుకుంటున్నాడు. విసుక్కుంటున్నాడు. తీపి తలపులు మనసులో చెలరేగగా రాబోయే మధురాను భూతికోసం తహ తహ లాడి పోతున్నాడు.

అతి భారంగా రెండు గంటలు గడిచాయి. ఎన్నియుగాలో గడిచినట్లనిపించింది వేణుకు. నిరీక్షించిన మధుర క్షణాలు సమీపించాయి.

చుట్టూ పరకాయించి చూచాడు వేణు. అగదిని అలంకరించిన రసజ్ఞులకు అదిలోనే జోతలర్పించాడు.

ఎత్తైన పందిరిమంచం...సెబిల్ పైన రతిమన్మథ ప్రణయశిల్పం ... ఇంకొక బల్ల పైన వీణ...మత్తెక్కిస్తున్న మల్లెపరిమళాలు...మంచు పొగలా మలమలకుంటున్న అగరువత్తుల ధూమం.

పసో కిలకిలలు విన్పించాయి. దివినుండి భువికేతెంచుదేవ కన్యవలె రాయంచలకు నడకలు నేర్పునట్లుమందగమనంతో వాణి అరుదెంచింది-గదిలోకి ఇమడించింది.

నవదంపతుల తొలిరేయి...యవ్వనం పార్థక మయ్యేవేళ...మదిలో దడదడలు చెలరేగుట అతి సహజం కదా!

ప్రణయాతిరేకముతో ఎదురు వెళ్ళి వాణిని శయ్యచెంతకు చేర్చాడు. చిరునిగ్గులు మోముపై అలముకొనగా... కమలు దించుకొని—తలను వంచుకొని మంచం అంచున కూర్చున్నది వాణి.

అందమైన తన గీతాలపుస్తకం ఆమె కందించాడు వేణు ఆమె అతనికోరికను అర్థం చేసుకున్నది. వీణ నందుకొని శ్రుతి చేసి గానమారంభించింది. వీణపై ఆ అమ్మలమిన్న మృదువైన ప్రేళ్ళు నాట్యం చేస్తున్నాయి.

గానవాహినిలో కరిగిపోతున్నాడతను...పరవళ్ళలో మనసు పరవళ్ళు తొక్కుతోంది. తాను రాసినపాట ఆమె కంఠంమంచి పసిపిస్తూకొంగొత్త అందాలను పుణికి పుచ్చుకొంటున్నది... వీణ అవిశ్రాంతి పలికింది...పాటపూర్తి కాబోదే గానం ఆగింది. వేణు తన్మయతను వదలి ఉలిక్కిపడ్డాడు...స్థాణువులా ఆచేతనుడయ్యాడు – ఉలుకూ పలుకూ లేకుండా ఉండిపోయాడు.

వాణి పిడికిళ్ళు బిగించి మెలికలుతిరిగి మంచం మీద పడిపోయింది. నోటిమంచి నురుగులు గక్కుతున్నది. అప్పుడప్పుడు వళ్ళు పటపటా కొరుకుతున్నది "ఫిట్స్‌లా వుంది" అనుకున్నాడు వేణు. ఈ హృదయ విదారక దృశ్యం చేశం చూడగానే అతని ఒళ్ళు జలదరించింది. ఏం చేయాలో పాలుపోలేదు. గబగబ తలుపు దగరకు నడిచాడు...

తలుపునకు బయటినుండి గొళ్ళెంవేసి నట్టున్నారు. ఎంతలాగినా తెరచుకోలేదు. దబదబా బాదాడు. బయటి వాళ్ళు ఏ పటాన తలుపు తియలేదు. వాళ్ళకు పరిస్థితి నిడమర్చి చెప్పేవరికి వేణుకు తల ప్రాణం తోక కొచ్చింది.

గడియతియగానే చప్పుడు చేస్తూ తలుపుతెరచుకుంది, మళ్ళీ "దభీ"మని చప్పుడయింది–వెనుదిరిగి చూచాడు. భయంకర దృశ్యం కనిపించింది.

స్తంభించిపోయాడు...మంచం మీదినుండి వాణి క్రిందపడివుంది. తల నుండి రక్తం ధారాపాతంగా స్రవిస్తున్నది... మామగారు, అత్తగారు తదితరులు లోనికివచ్చారు.

మధుర సంభాషణలతో, ప్రణయ విలాసాలతో శోభిస్తవలసిన శోభనపు గది ఘోరవిలాపాలతో ప్రతిధ్వనించింది!

లితుయేనియన్ కవి

(శివ వేణ తరువాయి)

సామాజిక సాహిత్యంతో జనకలుపుతుంది,

ఆత్మిక సమైక్యత

సోషలిస్టు సమాజంలో మనుషుల మధ్య శత్రుత్వం వుండటానికి సాధికమైన కారణాలేవీ లేవు. అయినప్పటికీ మనం అప్పుడప్పుడు ఒకరొరులకు బాధ కలిగించుతాము. మనలో ఇంకమా కొందరు స్వార్థపరులై వున్నారు. ఎవరికి వారే ప్రత్యేక మనుకుంటాము. అంటే దీనిఅర్థం మనుషులు. మనుషుల మధ్య నుండే సంబంధాలు మెరుగవాలన్నమాట. ఈ విషయంలో జీవితపు సౌందర్యాన్ని. ఆనందాన్ని కీర్తించడమే గాక. సంక్లిష్టమైన ఈ ప్రపంచంలో నివసించే సమకాలీన మానవునికి ఎంతో అవసరమైన వాటికోసం పోరాడే కవిత, కళలు కంటె ఎక్కువ సహాయపడగల్గినవి. ఇంకేముంటాయి.

మానవుడు ఆత్మికంగా సమ్రగత కలిగివుండాలి. తనకు లభించే అవకాశాలలో పూర్తివిశ్వాసం కలిగివుండాలి. అప్పుడతడు గొప్పగొప్ప భావాలను తోసివుదుడు. వాటికోసం పోరాడుతాడు అల్పమైన తన వ్యక్తిగత సౌఖ్యంతో తృప్తిపడడు. కవితలో నాటకీయతేగాక, తాత్విక అంశాలు కూడా అభివృద్ధి చెందాలి.

సాంకేతిక విజ్ఞానము మొదలైన ఇతర విషయాలు మానవునికి మరింత మలభంగా సౌఖ్యంలభించేటట్లుమాత్రమే చేస్తాయి. కాని మానవునికి సంతృప్తి అనేది ఎన్నటికి పుడదు అతనిభావాలు మేధస్సు అతనిచుట్టూ పుండే ప్రపంచమూ అభివృద్ధి చెందుతూనేవుంటాయి కవిత మానవునిలో ఉన్నతశక్తులను ప్రోత్సహించాలి. అతని భావాలను మేధస్సును ఉత్తేజపర్చాలి.

35 సంవత్సరాల అనుభవం.
అనేకవేలమందికిబాగుచేసినాయి
వరిబీజము(బుద్ధుకోడబుద్ధుపాధులకు
ఆపరేషన్‌లేకుండాబాగుచేయుబడును
అభాగములోనరముల బలహీనతకుతగుచికిత్సచేయుదుము
వివరములకు
అండ్ కో రిజిస్టర్డు
ఆసుపత్రి నయాబస్తీడిపో వద్ద
గౌలిగూడ, హైదరాబాదు. ఫోను:42870.
K&S

సినిమా డైరీ

బసంత్	—	పూలరంగడు
రాజేశ్వరి	—	పూలరంగడు
సాగరి	—	భార్య
మనోహర్	—	పాలమనసులు
ప్రభాత్	—	పాలమనసులు
దీపక్	—	నిలువుదోపిడి
చిత్రాణి	—	భార్య
అంజలి	—	బ్రహ్మచారి
అశోక్	—	బ్రహ్మచారి
కమల్	—	పిచ్చిపూజ
అలంకార్	—	అనుభవి రాజా అనుభవించు
ప్యారడైజ్	—	లాట్ సాహెబ్
రాయల్	—	జయేల్ తిఫి
జమరుద్	—	ఫ్రమ్ ఏరియట్ విత్ ఫ్యూరీ
మినర్వా	—	ఈవినింగ్ ఇన్ పారిస్
నవరంగ్	—	ఈవినింగ్ ఇన్ పారిస్
ప్యాలెస్	—	ఖాన యెఖుదా
అజంతా	—	హమ్‌రాజ్
దిల్వాడ్	—	హమ్‌రాజ్
ప్లాజా	—	ఎల్ డోరాడో
టివోలి	—	మ్యాన్ విత్ ఎస్టార్
డిమ్‌ల్యాండ్	—	బర్న్ ఫ్రీ
లైట్ హౌస్	—	ఆరబెస్క్
ఎంబసీ	—	ది ప్రెయిన్
రాజాజ్	—	ఐరన్ ఫింగర్
నటరాజ్	—	ది గోల్డెన్ గాడెస్ ఆఫ్ రియోబిని
లిబర్టీ	—	లాట్ సాహెబ్

ప్రేక్షక వాణి

"పద్మశ్రీ" అవార్డులు

ఆర్యా,

భారత ప్రభుత్వం, శ్రీవి. శాంతారామ్‌కు పద్మశ్రీ అవార్డును ఇవ్వబోయారు. అందులకు ఆయన సమ్మతించక అవార్డును నిరాకరించారు. ఫిలిం పరిశ్రమకు ఆయనచేసిన కృషి ఎంతోవుంది. తన సర్వాన్ని ఫిలింపరిశ్రమకు అంకితంచేశారు. వి శాంతారామ్‌కు పద్మశ్రీ అవార్డును బహూకరించడం శోచనీయం. ఒకవేళ ఆయన పద్మశ్రీ అవార్డును స్వీకరించినయెడల భారత ప్రేక్షకులందరికి విసుగ్గానే ఉండేది. అయినా భారత ప్రభుత్వం తరపున ఆయనకు "పద్మభూషణ్" అవార్డునైనా బహూకరించవలసినది.

సైదాబాద్ ఇ. రాజలింగం

హైదరాబాద్-56

పబ్లిక్‌గా టిక్కెట్ల బ్లాక్ మార్కెటింగ్

ఆర్యా!

ఈ రోజుల్లో ముఖ్యంగా జంటనగరములలో బ్లాక్ మార్కెటింగ్ జరుగని థియేటర్ ఒక్కటి లేదు. చిన్న, పెద్ద థియేటర్లలో బ్లాక్ మార్కెటింగ్ పబ్లిక్‌గా పోలీసు బందోబస్తు ఉన్నను జరుగుచునే యున్నది. అసలు బుకింగ్ తెరవకముందే బ్లాక్ మార్కెటింగ్‌లో మాత్రము కావలసినన్ని టిక్కెట్లు దొరుకుచున్నవి. ఆ టిక్కెట్లు వారివద్ద కెట్లు వచ్చుచున్నవోకాని వారి నడగించు వారెవరూ లేరు. పాసము చాలామంది ప్రేక్షకులు దూర, దూర ప్రదేశములనుండి వచ్చి గంటలతరబడి క్యూలో నిలబడినను టిక్కెట్లుమాత్రము దొరకక నిరాశచెంది వచ్చిన త్రోవనబట్టుచున్నారు. ఇంకకొంతమంది గత్యంతరములేక బాకులో టిక్కెట్లు అధిక మొత్తాలకు కొనుచున్నారు. ఇకపైనను థియేటర్ యజమానులు, పోలీసు శాఖాధికారులు తగు ప్రశ్నవహించి ఈ విధముగా బ్లాక్ చేయువర్తకులపై తగినచర్య గైకొని మావంటి ప్రేక్షకులు సినిమాలను చూచుటకు అవకాశమును కలిగింతురని ఆశిస్తున్నాను.

జాంబాగ్ ఏ. సుభాష్ చంద్ర

దక్షిణ మధ్య రైల్వే

టెండర్ నోటీస్ నెం: సిఎల్బ్యూ 148/41

దిగువ తెల్పిన పనికి 7-3-1968 గురువారం మధ్యాహ్నం 13-00 గంటల వరకు దిగువ తెల్పిన వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

ప. సం.	పని యొక్క వివరము	అంచనా విలువ	సెక్యూరిటి డిపాజిట్	ధరావతు	మొత్తం చెల్లించవలసిన ధరావతు పైకం
1.	విశాఖపాడ్ – వర్లి పైద్య నాథ్ సెక్షన్‌లో 151/8 కి.మీ